Regd No H.NL. 18

విడిప్రతి 60 పైసలు

27-2-1981 శుక్రవారం

రామా స్టీల్స్
(హోల్‌సేల్ ఇనుప వ్యాపారులు)
ట్రంకురోడ్డు - నిమ్లా హోటల్‌వద్ద
నెల్లూరు-1
ఫోన్ : 2017 రెసి : 2027
అన్నిరకముల ఇనుపసామానులు,
విక్రయించబడును.
మరియు మా అనుబంధ సంస్థ
సౌత్ ఈస్ట్ కోల్ కంపెనీ ద్వారా
రాక్షసి బొగ్గు (కోల్) కొరకు
మమ్ములను సంప్రదించండి

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 52 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 9

మ్యారేజి స్పెషల్ వెరైటీస్
వచ్చియున్నవి.

విచ్చేయండి! ఫోన్ 2420
VIMAL
విమల్ షోరూమ్స్
ఆథరైజ్‌డ్ షోరూమ్
కాపువీధి నెల్లూరు-1

శ్రీనివాసులు రెడ్డికి
ఆర్. టి. సి. అధ్యక్షత...

## గ్రహణంపట్టిందా?

మంత్రివర్గాన్ని ఏర్పాటునుంచి మళ్ళీ విస్తృత పర్యాయం పిలుపొచ్చాక మిగిలి పోయిన శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిని 'మాజీమంత్రి'గా అయ్యేలా చేసి వదిలెయ్యడం

హైదరాబాదు
వర్తమానం

ముఖ్యమంత్రి అంజయ్యగారికికూడా ఇష్టం లేదు. అందువల్లనే మూడురోజులక్రితం శ్రీనివాసులురెడ్డిని రోడ్డురవాణా సంస్థ అధ్యక్షుడుగా నియమిస్తూ ఉత్తర్వులేశారు. ఐతే ఒక్కొక్కసారి నోటికి ముద్దకుమధ్య దూరం చాలావుంటుంది. అనుకోని అడ్డంకులు అవరోధాలు అనేకం ఏర్పడుతుంటాయి. శ్రీనివాసులురెడ్డిగారి నియామకంకూడా అల్లాఅయింది. స్వయంగా ముఖ్యమంత్రే వేసిన ఉత్తర్వులు మూడురోజులదాకా అమల్లోకిరాకుండా నిల్చిపోయాయంటే, ఆయన నియామకానికి గ్రహణంపట్టిందనే అనుకోవాలి

ఐతే ఈ గ్రహణం ఎన్నోరోజులు వుండబోదు. బహుశా రెండు మూడు రోజుల్లోనే విడిపోవచ్చు: శ్రీనివాసులు రెడ్డికి తిరిగి - మంత్రిత్వం కాకపోయినా, శిరసమైన ఆర్ టి సి ఛేర్మనత్వం

—కొరవ 7వ పేజీలో

నెల్లూరు జిల్లాకు తుంగభద్ర నీరు

# ఎప్పటికి వస్తాయి?

# ఎంతవరకు ఉపయోగపడ్తాయి?

ఎండిపోతున్న పైర్లను కాపాడడానికి తుంగభద్రనుంచి తరలివస్తున్న నీరు నెల్లూరుజిల్లా పొలిమేరను చేరేసరికి ఇంకెన్నాళ్ళు పడుతుంది? ఆ నీరు మన పొలాలకు ఎప్పటికి పారతాయి? ఎన్నిపారతాయి? అప్పటికి ఈ పంట కొనప్రాణంతో నైనా మిగిలివుంటుందా?

పెన్నా డెల్టాక్రింద దాదాపు నేతైతే, యాభైవేల ఎకరాల్లో వేసిన ఐ.ఆర్. 20, ఐ ఇ టి. 2508 పైర్లు ఇప్పటికే చావు బ్రతుకులమధ్య కొట్టుమిట్టాడుతున్నాయి. వాట్ని కాపాడడానికి తుంగభద్రనుండి వెయ్యి క్యూసెక్కుల నీరు వదలబో

అన్నీ ప్రశ్నలే!

తున్నారు. అవి కె. సి. కెనాల్ ద్వారా, కడప జిల్లాలో ఆదినిమ్మాయపల్లెకువచ్చి, అక్కడ పెన్నలోకి ప్రవహించి, నెల్లూరు జిల్లా చేరుకోవాలి. మొత్తం హెచ్చు తక్కువ 250 మైళ్ళు ప్రయాణంచేయాలి. నీటిప్రయాణం రోజుకు 25, 30 మైళ్ళ కంటే ఎక్కువ వుండదట. అంటే తుంగభద్ర నుంచి పెన్నకు పదిరోజులప్రయాణ మన్నమాట.

అదీ ఏ ఆటంకాలు, అడ్డగింపులూ లేకుంటేనే! వాన చినుకురాలక, నీళ్ళకోసం అవురావురంటున్న ఈ సమయంలో ఏ

—కొరవ 7 పేజీలో

ఈ ఆనంద సమయంలో అందరికీ వందనాలు

1981 ఫిబ్రవరి 23 తేదీ సోమవారం ఉదయం

భోజన విభాగం

ప్రారంభించిన సందర్భములో విచ్చేసి ఆశీర్వదించిన మిత్రులకు, హితైషులకు, మా ఖాతాదారులందరికీ వందనాలు!

శ్రేయోభిలాషులు:

శ్రీ గ్రోసు గోపాలయ్య
ప్రొప్రయిటర్: మురళీకృష్ణ గ్రూప్ ఆఫ్ హోటల్స్, నెల్లూరు.

| | |
|---|---|
| K. V. R. బ్రదర్సు, నెల్లూరు | శ్రీ ఆనం వివేకానంద రెడ్డి, నెల్లూరు |

| | | | |
|---|---|---|---|
| బి. గంగాధర రెడ్డి<br>నెల్లూరు | కిసాన్ సెంటర్<br>పొగతోట, నెల్లూరు | వి. వెంకటసుబ్బయ్య&సన్స్<br>గోల్డ్, సిల్వర్ మర్చంట్, నెల్లూరు | సాధు నరసింహారావు<br>నెల్లూరు |
| రైతు డిపో.,<br>దారకాను, నెల్లూరు | శ్రీదేవి ఎంటర్ ప్రైజెస్<br>విజయమహల్‌గేటు, నెల్లూరు | జి. రమణారెడ్డి<br>సిండికేటు బ్యాంకు, నెల్లూరు | చిగురుపాటి మాల్యాద్రి<br>వెంకటాచలం |

వెంకటరమణ విలాస్
పొగతోట (ఫోన్: 1637) నెల్లూరు

మా ప్రత్యేకాభినందనలు
వి. హెచ్. బాబు
ప్రొప్రయిటరు

ఇండియా టుడే భారత్‌లో

# పత్రికా విలేఖరిమీద పోలీసుల దౌర్జన్యం!

ఇండియా టుడే భారత్‌లో ప్రజాస్వామ్యం ఉంది, వాక్‌స్వాతంత్ర్యం ఉంది, పత్రికా స్వాతంత్ర్యం ఉంది. వీటితోపాటు రాష్ట్రాల నోళ్ళు మూయించటానికి కలాలకు సంకెళ్ళు వెయ్యడమూ వుంది. పత్రికల మీద ఆంక్షలు విధించడం, పాత్రికేయులమీద దౌర్జన్యం జరపడమూ ఉంది.

ఒరిస్సాలో ఒక పత్రికావిలేఖరి మీద దాడిచేసి, అతని దార్కాను మానభంగం చేయబోయేగాక, నిట్టనిలువునా ప్రాణాలు తీసిన సంఘటన యింకా మన స్మృతిపథం నుంచి పూర్తిగా చెరిగిపోక ముందే, ఆ అనాగరిక సంఘటన నుండి దేశం యింకా

ఈవారం...

పూర్తిగా కోలుకోకముందే, ఆ ఒరిస్సాలోనే మరొక సంఘటన.

ఒరిస్సాలోని ఒకానొక ప్రముఖ దినపత్రికకు పూరీజిల్లా తియోదాగోవా అనే టౌన్లో విలేఖరిగా పనిచేస్తున్న జటర్వరాన రాణా అనే యువకుణ్ణి ఫిబ్రవరి 10 తేదీ పోలీసులు అరెస్టుచేశారు. ఊర్కే అరెస్టు చెయ్యడంకాదు; ఘోరాతిఘోరమైన నేరం చేసిన వాడికి వేసినట్లు చేతులకు బేడీలువేసి వడివీధుల్లో ఈడ్చుకుంటూ ఊరంతా తిరిగించారు. జనం నిశ్చేష్టితులై కళ్ళప్పగించి చూస్తుంటే, పోలీసులు తమ ప్రతా

—తరువాయి 10వ పేజీలో

# బహుగుణ పాఠం బాగానేవుంది!

సోషలిస్టు డెమాక్రటిక్-ఫ్రంట్ నిర్మాత బహుగుణ ఆ ఫ్రంట్ నిర్మాణానికి కాకముందు గావించిన అర్థశతాబ్దపు ఉపన్యాసం లోని ఒక అంశం-అక్షరాలా అన్నిపార్టీలు అమలుజరపవలసింది-వున్నది.

దానిపైవం: 'అన్ని రాజకీయపక్షాలు సమాజంలో ఆడిట్ చేయించి, ద్రవ్యం ఎక్కడనుంచి వస్తున్నదో స్పష్టంగా తెల్పవలెను"

అట్లాతెల్పితేనే, దానిని ఒక పక్షంగా గుర్తించవలెననే ప్రజాభిప్రాయం పెద్ద యెత్తున రావలెను. బహుగుణ ఫ్రంట్ పార్టీగా రూపొందగానే ఆ సూత్రాన్ని అమలుపరచి ప్రదర్శిస్తే, ప్రజాభిప్రాయం ఆవిధంగా సిద్ధంకావడానికిమార్గం సుగమవుతుంది.

ఇంతేగాక పవర్ వుండే పార్టీ పదవులలోకి వ్యక్తులను నియోగించేటప్పుడు తాత్కాలికంగా అధికారంలో వున్న వారి చిత్తం వచ్చినట్లు గాక, ఆ పదవులకు తగిన అర్హతలను బట్టి, యోగ్యతలను బట్టి ఆ నియామకాలు, ఎంపికలు జరగవలెననే

## చుండి జగన్నాథం

సూత్రం కూడా ఆచరణయోగ్యం కావలెను దీని విషయమై కూడా ప్రజాభిప్రాయం గట్టిగా పట్టించుకోవడం మంచిది,

○ ○ ○

అమెరికన్ల చేష్టలు మళ్ళీ మొదలైనవి. ఈతరుణంలో, అలీనరాజ్యాం మాటవిని, రష్యా, చైనాలు సర్దుకోవడం మంచిది.

అఫ్‌గానిస్తాన్‌లో సోవియట్ యూనియన్ గావించిన మిలటరీజోక్యం అసహ్యం అని చైనా అభిప్రాయం. వియత్నాంవల్ల చైనా పీపుల్స్ రిపబ్లిక్ పైన అరి. కంపూచియాలో పోల్‌పోట్ దుర్మార్గులకు ఆ రాజ్యం ఇచ్చినప్రోత్సాహం అన్యాయమనీ, క్రూరమనీ రష్యా వాదం. రెండూ నిజమే.

సమయానికి అలీనుల సలహా, మన పుణ్యమా అని అందినది. ఈ అవకాశాన్ని జారవిడువరాదు.

రష్యాపిచ్చి, చైనాపిచ్చి ముదిరి అలీన పథలో అమెరికాకు దివ్యంగా ఉపకరించింది. హిందూమహాసముద్రంలో దానిదీగో గార్షియా సన్నాహాలు అలీన తీర్మానంలో ప్రస్తావనకేరాలేదు.

ఇదీ రష్యా-చైనాల ఘర్షణల ఫలితం. ఇప్పటికైనా మేల్కొంటవాలేదా?

మొత్తం కమ్యూనిస్టుద్యమం ప్రపంచాన ఆలోచించుకోవలసిన సమస్య ఇది!

ఆ ఉద్యమంలో ఇదొక పెద్దమలుపు.

○ ○ ○

మరొకమలుపు రష్యాకుపోలాండ్‌లో సిద్ధంగావున్నది. కొత్తగా ఆ రాజ్యాన ప్రధానిగా ప్రతిష్ఠాపించబడిన మిలిటరీ సేనాని, లోకం ఊహించేటంతటి దూకుడు కాంపీ. వట్టి - విడుపులు గలవాడనీ, స్వేచ్ఛనుకోరే కార్మికనాయకులతో సహా దానపడి, దేశాన్ని శాంతింపజేస్తాంపి అంటున్నారు. పట్టు - విడుపులలో పట్టును ఎక్కువగాప్రదర్శిస్తే పర్యవసానం చెడాయుతుందని, మాస్కో తదితర మిత్రకోటి సహారముమేరకు ఈ సేనాని నియామకం జరిగివుండవచ్చును.

ఇతవరకు పోలాండ్‌లో జరిగినదంతా All is well that ends well ధోరణిలో నడిచింది. అదే ఆ సీమకు క్షేమాన్ని సమకూర్చేమార్గం. వితండవాదుల సంహాను సేవివాటిస్తే కొంపలు మునుగుతవి.

కమ్యూనిస్టుపార్టీ పరిపాలనను అందరు అంగీకరిస్తూనేవున్నారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు తమతమ సంఘాలను స్వేచ్ఛగా నడుపుకుంటామంటారు. అర్థికంగా క. పార్టీ చెప్పినదానికి విరుద్ధంగా ఏమీ జరగడంలేదు


కాకుంటే, పార్టీ సంఘాలే (లేదా దానికు భృత్యానుభృత్యులు) ప్రతిసంఘంలోనూ పరిపాలిస్తామంటే, ఆత్మగౌరవం కలవారెవరూ ఒప్పుకోరు. ఈ జగతాన్ని

—తరువాయి 10వ పేజీలో


## మలేరియా రాకుండా జాగ్రత్త పడండి

ఆరోగ్యంగా ఉన్నవారిని మలేరియా దోమ కుట్టడంతో ఈ జ్వరం వ్యాపిస్తుంది.
మలేరియాతో బలహీనత ఏర్పడుతుంది. పని చేయలేకపోతారు. వేతనాలు తగ్గిపోతాయి.
పొలాల్లో, కర్మాగారాల్లో ఉత్పాదన తగ్గుతుంది

సమయానికి చికిత్స జరగకపోతే
మెదడు జ్వరంతో ప్రాణహాని కలుగుతుంది





మీరు చేయవలసినది :

మలేరియా నిర్మూలనకు మీరు ఈ విధంగా తోడ్పడవచ్చు:

- డిడిటి లేదా (ఇతర క్రిమి సంహారకాలు) చల్లే బృందంతో సహకరించాలి. మీ గ్రామంలో/ప్రాంతంలో ప్రతి ఇంట్లో మందులు చల్లించాలి.
- మీ ఇంట్లో అన్నిచోట్ల అప్పుడప్పుడు మందులు చల్లించేట్టు చూడండి. పశువుల పాకలు, పూజ గది, వంట గదిని వదలవద్దు.
- మందులు చల్లేప్పుడు, ఆహార పదార్థాలు మూత పెట్టాలి. పశువుల మేత కప్పిపెట్టాలి.
- జ్వరం వచ్చిన ప్రతి ఒకరికి, రక్త పరీక్ష జరిపి క్లోరోక్విన్ బిళ్లలు ఇవ్వాలి.
- మలేరియా ఉన్నట్టు రక్త పరీక్షలో తెలిశే, పూర్తిగా అయిదు రోజులు మందు వేసుకోవాలి.

మీరు తప్పక చేయవలసినది :

ఎవరికయినా ఎక్కువ జ్వరం వచ్చినా, జన్ని ఏర్పడినా, వారు అపస్మారక స్థితిలో ఉన్నా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, డిస్పెన్సరీకి లేదా ఆస్పత్రికి రోగిని తీసుకెళ్లండి.

గుర్తుంచుకోండి :

మలేరియా పోగొట్టే మందులు ఈ క్రిందిచోట్ల ఉచితంగా ఇస్తారు : ఆస్పత్రులు, డిస్పెన్సరీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మందుల పంపిణీ కేంద్రాలు, జ్వరాల చికిత్స డిపోలు. మలేరియా కార్యకర్తలు, సమాజారోగ్య స్వచ్ఛంద సేవకులు కూడా మలేరియా మందు ఇస్తారు.

జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం

(ఆరోగ్యము, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ)

22, కామనాథ్ మార్గ్, ఢిల్లీ-110054.

davp. 80/305

జీడి మామిడి వేసిచూడండి!

# ఎకరాకు మూడువేలు రాబడి!

ఎం. ధన్వంతర రెడ్డి

వర్షాధారం పెంపకంలో జీడిమామిడి తోటలు చాలా లాభదాయకమైనవి. నేల కోతను అరికట్టేందుకు మొట్టమొదటగా పోర్చుగీసువారు 16వ శతాబ్దంలో జీడిమామిడిని మనదేశంలో ప్రవేశపెట్టారు. అంతేగాదు, ఈ చెట్లవేళ్ళు బాగా లోతుకు పోవడమేగాక, ప్రక్కకు కూడా విస్తారంగా వ్యాపించడం వల్ల కోస్తాజిల్లాలలో తుఫాన్ నివారణకు ఇది చాలా ఉపకరిస్తుంది. మన దేశంలో దాదాపు ఐదులక్షల టన్నుల జీడిమామిడిగింజలను ప్రాసెస్ చేసి, జీడిపప్పు ఉత్పత్తిచేయగల 300 ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు ఉన్నాయి. ఐతే, ఈ శక్తికి తగినంత గింజల ఉత్పత్తి దేశంలో లేకపోవడంవల్ల ఇంత పరిశ్రమ వృధాగా పడి వుంది. ఇంతకుముందు తూర్పు ఆఫ్రికా దేశాలనుంచి, జీడిపప్పు ప్రాసెసింగ్ కోసం జీడిగింజలు దిగుమతి అవుతుండేవి.

ఐతే ఆ దేశాలలో ఇటీవల ప్రాసెసింగు పరిశ్రమ వృద్ధిచెందడంవల్ల మన ప్రాసెసింగు పరిశ్రమ పని కోల్పోయింది. దీనివల్ల దాదాపు 2 లక్షలమంది కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు; 100 కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యం కోల్పోతున్నాము.

ఈ దుస్థితి నివారించడానికి ఇటీవల మన ప్రభుత్వాలు చాలా పథకాలు చేపడుతున్నాయి. ఇప్పుడుండే తోటలనుగుణిని అభివృద్ధి చేయడం, ముదిరిన తోటల్లో తిరిగి మొక్కలు నాటడం, కొత్తతోటల పెంపకాన్ని సాధ్యమైనంత ఎక్కువగా ప్రోత్సహించడంవంటి పథకాలను ఇప్పుడు అమలుచేస్తున్నారు.

మనరాష్ట్రంలో ఇప్పుడు దాదాపు 62 వేల ఎకరాలలో జీడిమామిడి తోటలున్నాయి. వచ్చే ఐదేండ్లలో మరొక 40 వేల ఎకరాలలోనైనా ఈ తోటలు అభివృద్ధిచేయాలని ప్రభుత్వం సంకల్పించివుంది. శ్రీకాకుళం, పశ్చిమగోదావరి జిల్లాలలో ఈ

—కొరవ 11వ పేజీలో

# వేసక్టమీవల్ల గుండె జబ్బులు వస్తాయా?

ఒక్కొక్కసారి సైన్సు పరిశోధనలు అన్నిటినీ తేలిపోని ఇబ్బందుల్లో పెట్టేస్తుంటాయి. ఇటీవల అమెరికాలో నాన్సీ అలెగ్జాండర్ (Nancy Alexander) అనే ప్రాథమిక శాస్త్ర విజ్ఞానురాలు పాలకులనేకాక, శాస్త్రవేత్తలను, సైన్సు పరిశోధకులన్నీ, కడకు సర్కారువార్ని సైతం ఇరుకున పడేసింది. వేసక్టమీవల్ల గుండెజబ్బులొస్తాయని దాఖలుగా చెప్పేసి 'తాంబూలాలిచ్చేశాను. తన్నుకు చావండ'న్నట్లువుండిపోయిందామె. ఇప్పటికి ఒక్క అమెరికాలోనేకాదు; ఇంకా అనేకదేశాల్లో ఇదొక చర్చనీయాంశమైపోయింది.

ఈ జనాభా ఇట్లాగే పెరుగుతూ పోతే మరో పాతికేళ్ళలో మనిషి నిల్చోడానికి కూడా చోటుండదని 'చతుర ఏకత మహితలంబు'న అని జనాభా శాస్త్రవేత్తలు గోలపెడ్తున్న సమయంలో నాన్సీ అలెగ్జాండర్ పరిశోధన గోరుచుట్టుమీద రోకటిపోటే అయింది. 'ఇద్దరు లేక ముగ్గురు చాలు'న్న ఎర్రత్రికోణ ప్రచారం ఒక్క మన దేశంలోనే కాదు, అనేక పాశ్చాత్య దేశాల్లో-కడకు సోషలిస్టు దేశాల్లోకూడా-విపరీతంగా జరుగుతూంది. ప్రపంచం మొత్తమ్మీద, ఇప్పటిదాకా 8 కోట్ల 50 లక్షల మంది పురుషులు వేసక్టమీ

> సైన్సు లోకంలో
> సరి కొత్త
> ఆటంబాంబు!

చేయించుకున్నారని లెక్కలు తేల్చారు. అందులో ఒక్క అమెరికాలోనే 60లక్షల మంది చేయించుకున్నారట.

మనదేశంలో కుటుంబ నియంత్రణ (ఇప్పుడు కుటుంబ సంక్షేమం) తొలుత అపోహలు అనుమానాల్లో చిక్కుకున్నా, రాను రాను ఆ మబ్బులు విడిపోయాయి, [illegible] సైతం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లకు సిద్ధమవుతున్నారు. మన దేశంలో కుటుంబనియంత్రణ ఇంతగా ప్రాచుర్యంలోకి రావడానికి ప్రభుత్వం చాలా వరకు కారణమనవచ్చు. రేడియోలో టి. వి. లో, సినిమాల్లో పత్రికల్లో-ఎక్కడచూచినా ఈ పథకం గూర్చే ఊదరపెట్టేసింది. పైగా ఇది నిరపాయకరమైందన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడ్డంవల్ల కూడా ఈ పథకం క్రమంగా ప్రజల్లోకి పోగలిగింది.

మనదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా వేసక్టమీ నిరపాయకరమైందనే విశ్వాసం ఏర్పడింది. సంతాన నిరోధానికి పురుషులు చేయించుకునే ఆపరేషన్వల్ల లైంగికేచ్ఛగానీ, లైంగిక శక్తిగానీ ఏమాత్రం తగ్గదని శాస్త్రవేత్తలు స్పష్టం చేయడంతో 'వేసక్టమీ' బాగా ప్రచారంలోకి పైగా వచ్చింది. ఆపరేషన్ చాలా సులువైనదీ, సునిమిషాల్లో అయిపోతుంది. ఇతర జబ్బులేమీరావు. అనే నమ్మకం కూడా వుంది.

కానీ ఈనెల మొదటివారంలో అమెరికాలో గుండెజబ్బులమీద జరిగిన ఒక సదస్సులో నాన్సీ అలెగ్జాండర్ ఈ విషయం మీద పెద్ద ప్రశ్నార్థకం పెట్టడంతో మొదలెత్తుకోవలసి వచ్చి[illegible]

నాన్సీ అలెగ్జాండర్ ఆషామాషీగానో, నిర్లక్ష్యంతోనో ఈ మాట అనలేదు. అమెరికాలోని ఒకానొక శాస్త్ర పరిశోధనా కేంద్రంలో ఫిజియాలజిస్టుగా పనిచేస్తున్న నాన్సీ అలెగ్జాండర్, థామస్ క్లార్క్సన్ అనే జంతుశాస్త్ర నిపుణుడితో కలిసి దాదాపు రెండేళ్ళు చేసిన పరిశోధనల సారాంశం ఇది. కోతుల మీద పరిశోధన సాగించారువారు. పది మగ కోతుల్ని ఒక జట్టుగా తీసుకొన్నారు, వాటికి బాగా కొలెస్ట్రాల్ వున్న ఆహారం యిచ్చారు. సంవత్సరం తర్వాత వాటిలో ఐదు కోతులకు వేసక్టమీ చేశారు. వేసక్టమీ చేయని వాటిలో కన్నా చేసిన వాటిలో కొలెస్ట్రాల్ విపరీతంగా పేరుకొనిపోయిందట. తర్వాత మరొక జట్టు పురుషవానరాల మీద కూడా కొద్ది మార్పులతో ఇటువంటి ప్రయోగాన్నే చేశారు. వీటివల్ల వాళ్ళకు తేలిందేమిటంటే- వేసక్టమీ చేయించుకున్న వాటిలో కొలెస్ట్రాల్ ఎక్కువగా పేరుకుంటుంది.

వేసెక్టమీ అంటే వేస్ డిఫరెన్షియా (Vas Defernetia అనే నరాన్ని కత్తిరించెయ్యడం. ఆ నరం ద్వారా వీర్యం ప్రసరిస్తుంది దాన్నికత్తిరించేసినా, వీర్యం మాత్రం యధా ప్రకారంగా ఉత్పత్తి అవుతూనే వుంటుంది. ఐతే కత్తిరింపు వల్ల అవరోధం ఏర్పడి, వీర్యం పరిసరాల్లోని టిష్యూల మీదికి కారుతుంది. టిష్యూల మీదనే కాకుండా, రక్తవాహికలలోకి కూడా కారడం జరగవచ్చు. అట్లా రక్తవాహికల్లో వీర్యం చేరినప్పుడు [illegible] యాంటీబాడీస్ (Antibodies) పోరాటం సల్పుతాయి. ఆ విధంగా వీర్యానికీ, ఆంటీబాడీస్కు జరిగే యుద్ధంవల్ల నరాలు దెబ్బతింటాయి; కొలెస్ట్రాల్ డిపాజిట్ ఎక్కువవుతుంది. దానివల్ల గుండెజబ్బులు వస్తాయి.

ఇవీ నాన్సీ అలెగ్జాండర్ పరిశోధనలో తేలిన విషయాలు. ఐతే దీన్నంతటితో వదిలెయ్యరాదా? మారుమాట్లాడకుండా గంగిరెద్దుల్లాగా తలలూపడానికి వీల్లేదు శాస్త్రజ్ఞులు. ఈ ఒక్క పరిశోధనతోనే వేసక్టమీని గుండెజబ్బులతో ముడిపెట్టడం మంచిది కాదని కొందరంటున్నారు. అసలా వేసక్టమీ చేయించుకున్నవారికి గుండెజబ్బులు ఎక్కువగావస్తున్నట్టు సాక్ష్య

—కొరవ 11వ పేజీలో




# జిల్లా వార్తలు

(1వ పేజి కొరవ)

మెడలు తెగుర్కొ ఉన్నవి. వారిలో కొందరికి ఏ ఉద్యోగమూ లేదు; ఇంకొందరు అసలు ఉద్యోగవసరంలో లేరు. అప్పుడు వారందరికీ బ్యాంకు నుంచి నోటీసులు అందుతున్నాయట. వడగు పెట్టకమ్మ పున్నవారి విలాలు, ఇప్పుడు అప్పు చేసి కొడుకు లాగుతున్నారట. ఇంకొక చిత్రమైన విషయమేమిటంటే, అసలీ ఉదంతంతో ఏ సంబంధమూ లేని వారికి ప్పుడు కూడా అప్పుదొరకటం. గ్రామ కరణం ఎవరెవరి కివ్వాలనో, అన్నత్రిమున్న వారివని చెప్పడంవల్ల ఈ అన్యాయం జరుగుతున్నదని గ్రామస్తులు గోలపెడుతున్నారు. ఆ ల్యాం- బ్యాంకు ప్రతినిధులూ- అసలు దొంగలను దొరల మూరి వదిలేస్తూ, అమాయకులను పీడించడమేమిటండీ! చేతనైతే పరారా పెద్దలను పట్టుకోండి, లేకుంటే చెంపలు వేసుకొని తప్పుకోండి.

### సిద్ధనకొండూరు హోటళ్ల దొంగతనం

కావలి తాలూకా సిద్ధన కొండూరులో ఏడాది నుంచి హోటళ్లు తరచు దొంగతనానికి గురౌతున్నాయి. దీనికి ఎప్పటికప్పుడు పోలీసు రిపోర్టు ఇవ్వడమేగాని, ఒక్క హోటలుకూడా దొరకటంలేదు. ఒకవారం పదిరోజుల క్రితం గ్రామస్తులే ఒక దొంగ స్టౌస్టౌను ఆయాకి తీసుకొని వస్తున్నారట; దానిని పోలీస్ స్టేషనులో అప్పగించారట. ఐతే, ఇంతవరకు దొంగలమాత్రం దొరకటలేదని ఒక హోటలుదు [illegible] పోలీసులు కొంచెమైనా శ్రద్ధ చూపాలి.

### అమంచర్లలో ఫ్యాక్ట్ సభ

అమంచర్లలో ఫెర్టిలైజర్స్ కెమికల్స్ కంపెని (ఫ్యాక్ట్) మొన్న 19 తేదీ ఒక సభజరిపింది. ఇది ఫ్యాక్ట్ దత్తతగ్రామం. కంపెని మార్కెటింగు మేనేజర్ శ్రీ కె. పుష్పరాజ్ సభనుప్రారంభించారు. ఎస్. ఎఫ్. డి. ఎ. ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ఆర్. రామనాథరావు అధ్యక్షించారు. శ్రీ బి. వి. మధుసూదనరావు అమంచర్లలో ఫ్యాక్ట్ కార్యక్రమాలు వివరించారు. ఏరియా మేనేజర్ శ్రీ ఎస్. రామస్వామి అన్నపుత్రాం, శ్రీ పుష్పరాజ్ ప్రేయద్గ పందారు.

తర్వాత కేనెటీగం పరిశ్రమపై ఒక చిన్న ప్రదర్శన ఏర్పాటుచేశారు. సెరికల్చర్ అసిస్టెంట్ డైరక్టర్ శ్రీ కె. ఎల్. గాంధారావు ప్రదర్శనపర్యవేహించారు.

గ్రామస్తులు శ్రీ కృష్ణప్రసాద్ మాట్లాడారు. సేల్స్ ఆఫీసర్ శ్రీ బి. చంద్రారెడ్డి వందనాలు చెల్లించారు.

### కావలి లారీప్రమాదం

కావలి ఫైర్ సర్వీస్ స్టేషన్ దగ్గర 22 తేది ఒకలారీ వేపచెట్టును ఢీకొన్నదట. అంతటితో ఆగక, నాలుగు టెలిఫోన్ స్తంభాలనుకూడా పడగొట్టిందట. ఈ శబ్దం విని ఫైర్ ఆఫీసర్ శ్రీ సయ్యద్ రహమాన్ వెంటనేపోయి లారీలో ఇరుక్కొని పోయిన డ్రైవర్‌ను, క్లీనర్‌ను బయటకు తీసి, ఆస్పత్రిలో చేర్చారు. అప్పటికే ఇద్దరికీ కాళ్ళు, చేతులు విరిగాయి, సమయానికి ఫైర్ ఆఫీసర్ పోకుంటే ప్రాణాపాయంకూడా సంభవించేదట.

### కిష్టాపాడు అగ్నిప్రమాదం

కావలితాలూకా కిష్టాపాడులో 14 తేది మధ్యాహ్నం ఒక చిన్న అగ్నిప్రమాదం జరిగింది. చేబర్ల బాలిరెడ్డి ఇంటికి మొదటగా నిప్పంటుకున్నదట; అదిప్రక్కకు వ్యాపించి ఆరుయిళ్ళు కాలి బూడిదై పోయాయి. నష్టం దాదాపు 20 వేలు.

24 తేది బ్రాహ్మణక్రాకలో ఒక పశువుల కొట్టం తగులబడింది. అదృష్టం బాగుండబట్టి అది వ్యాపించలేదు మార్పికూడా రాలేదు. అప్పుడే అగ్ని ప్రమాదాలు. అమ్మా అక్కలారా! బొయ్యి ఆర్పకంలో పయ్యారం పొద్దమ్మా! గ్రామాలే బూడిదై పోతాయి.

### పెంచలుకోనా? చీకటి కోనా?

పెంచలుకోన దేవస్థానంలో కరెంటు లేదట; బిల్లులుకట్టలేదని, అందువల్ల వరుసగా నిలిపివేశారని ఒకపాఠకుడు రాస్తున్నారు. పెంచలుకోన చీకటికోన గావటం అన్యాయం; ట్రస్టీలు ఏంచేస్తున్నట్లు?

### తురిమెర్ల మంచినీటి పథకం

రాపూరు తాలూకా తురిమెర్లలో సంరక్షిత మంచినీటి పథకానికి మంత్రి సముఖ శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి 26 తేది ప్రారంభోత్సవం చేశారు ఈ పథకానికి రెండులక్షల 77 వేల రూపాయలు ఖర్చయిందట. ఈ సందర్భంగా ఒక చిన్న సభ. ఎమ్మెల్యే శ్రీ ఎన్. వెంకటరత్నం నాయుడు అధ్యక్షించారు. శ్రీ ఎం. ఆర్. రెడ్డి, శ్రీ టి. ఆర్ మోహన్ తదితరులు మాట్లాడారు. సర్పంచ్ శ్రీ ఎం. కృష్ణనాయుడు స్వాగతించారు.



బాలల క్రీడోత్సవాలలో మునిసిపల్ స్కూల్స్ డైరెక్టర్ చే కూచిపూడి నృత్యంలో ప్రత్యేక బహుమతి పొందిన నెల్లూరు బాలిక కుమారి ఎ. సుశీల కుమారి.

### శ్రీహరికోట నిరసన

శ్రీహరికోటలో షార్ ఉద్యోగులు 3 తేది నల్లబ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన జరిపారు. ఉద్యోగుల న్యాయవిషయాలలో యూనియన్ గొడవల్లో అధికారుల తీరుకు నిరసనగా ఈ ప్రదర్శన జరిగింది.

★


తార బొమ్మల మ్యాచెస్

మీ అభిమాన సినీ తార బొమ్మ-
15 సన్‌ఫ్లవర్ ఖాళీ అగ్గి పెట్టెలు పంపినవారికి
ఉచితము




జయప్రద
శ్రీదేవి
జయసుధ
సుజాత

ది హింద్ మ్యాచెస్ లిమిటెడ్

సన్‌ఫ్లవర్ సేఫ్టీ మ్యాచెస్
దిట్టమైన, నమ్మకమైన అగ్గిపుల్లలు

అన్ని వివరాలకు కలుసుకొండి మీకు దగ్గరి డీలరు

మెసర్స్ బాంబే ట్రేడింగ్ కార్పొరేషన్

21.309, పెద్దబజారు, నెల్లూరు. ఫోన్: 248.



రుచి ఉంటే చాలదు

శుచికూడా ఉండాలి

రుచి శుచి రెండూవున్న

మాంసాహార భోజనశాల

★

హోటల్ ఆనంద్

ఎ. సి. డైనింగ్ హాల్

56 సౌత్ బోగ్ రోడ్డు, మద్రాసు-17.

★

రండి! రుచి చూడండి!!

ప్రొ

ఉచ్చూరు ఆదెపరెడ్డి

Phone. 444560


Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore-1 (A. P.)